




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 3 జూన్ 2025


## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

◆ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



మిగతా 5లో

## జిల్లా కేంద్రంలో పతాకావిష్కరణ

: రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్



◆ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలను ఉద్దేశించిన మంత్రి
◆ అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మానం
◆ అమరవీరుల స్థూపానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మంత్రి

మిగతా 8లో

## రాష్ట్ర అవతరణ కోసం అమరుల త్యాగాలు మరువలేనివి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి



మిగతా 5లో

## వారంలో వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తాం

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 4లో


## అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డిమేజర్ న్యూస్....రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పోలీస్ పరేడ్ గ్రౌండ్లో సోమవారం నిర్వహించిన వేడుకలు అత్యంత గౌరవంగా, జాతీయాభిమానం నింపేలా సాగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణత్యాగం చేసిన అమ-రవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "తెలంగాణ సాధనలో ఎందరో యువకులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి త్యాగాలనే మనం ఈ రోజు గుర్తు చేసుకుంటున్నాం. తెలంగాణ ఏర్పాటైన వేళ, ఆ త్యాగాలను మరచిపోకూడదు," అని అన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ పారితోష్ పంకజ్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్ నిండా దేశభక్తి తారసపడేలా సాగిన వేడుకల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో దర్జాగా అక్రమ నిర్మాణాలు

- అలీ నగర్ తెలంగాణ కాలనీలో అక్రమ నిర్మాణాలపై స్థానికుల ఫిర్యాదు
- తూతూ మంత్రంగా రెవెన్యూ అధికారుల చర్యలు - ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూములు కాపాడాలని స్థానికుల వినతి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అలీ నగర్ తెలంగాణ కాలనీలో నీ సర్వే సంఖ్య 2 7లో జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులపై స్పందించిన తాసిల్దార్ దేవదాసు ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ జెసిబి తో కూల్చివేతలు చేశారు. కాగా అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా 11 అక్రమ నిర్మాణాలు కొనసాగుతుండగా కేవలం రెండింటిని మాత్రమే నామమాత్రంగా కూల్చివేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. అధికారుల చర్యలు రియల్ వ్యాపారులకు మద్దతు గా ఉన్నాయని వాపోతున్నారు. కొన్ని రోజులుగా జరుగుతున్న ఈ వ్యవహారంపై స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన చర్యలు శూన్యమన్నారు. కేవలం నామమాత్రంగా తనిఖీలు నిర్వహించి తూతూ మాత్రం కూల్చివేతలు జరుపుతున్నారని ఆరోపించారు. ఈ మేరకు జిల్లా ఉన్నతాధికారులకు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు చేసిన విషయాన్ని స్థానికులు గుర్తు చేశారు. కొందరు వ్యక్తులు స్థానికంగా రియల్ వ్యాపారం పేరిట ప్లాట్లను విక్రయిస్తూ ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. బాధ్యులైన వ్యక్తులపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగు విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తుల నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## పారిశుద్ధ కార్మికులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

గజ్వేల్ మేజర్ న్యూస్ : కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 6, 7 వ వార్డుల లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్



మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే కార్మికులకు లబ్ధి జరుగుతుందన్నారు గత ప్రభుత్వం మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు వారికి సమయానికి వేతనాలు ఇవ్వక తీవ్ర ఇబ్బందుల గురిచేసారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి



కార్మికులకు ఇతర రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనాలు సమయానికి చెల్లిస్తుంది అన్నారు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ పాత్ర అమోఘమైంధి అన్నారు పారిశుద్ధ కార్మికులకు సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తంజముల్ మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతిన్ ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ వాహిద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రేగొండ గౌడ్ వు డెం శ్రీనివాస్ రెడ్డి చిట్కుల శివారెడ్డి మన్నే అరుణ్ కుమార్ జోగిని లక్ష్మణ్ మొనగారి రాజు పూజారి శ్రావణ్ కుమార్ కృష్ణ మహేష్ చారి బాబు ముత్యాలు వంక నరసింహులు.

## తెలంగాణ అంకితభావానికి ప్రతీక జెండా ఆవిష్కరణ వేడుక

### : కమిషనర్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు కన్నుల పండుగ అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు..

మున్సిపల్ కార్యాలయం ముందు జాతీయ జెండా ఎగరవేసిన కమిషనర్ జ్యోతి రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వీరుల ఆశయాల విజయ రూపం తెలంగాణ రాష్ట్రం, జన పోరాటానికి జ్ఞాపకార్థం అవతరణ దినోత్సవం, ఎందరో అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజల అంకితభావం ఆకాంక్షలను అనుగుణంగా ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో మున్సిపల్ అభివృద్ధిలో అడుగు వేద్దాం అని ఆమె తెలిపారు..

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ, మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్ పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ అవిర్బావ దినోత్సవ వేడుకలు





రామచంద్రపురం మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో జూన్ 2వ తేదీ ఉదయం ఘనంగా ఆవిర్భావ వేడుకలు మున్సిపల్ కమిషనర సంగారెడ్డి జాతీయ పతాకావిష్కరణ గావించడం జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా. శ్రీమతి.సిక్కిరెడ్డి, జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, అర్జున్ అవార్డు గ్రహీత విచ్చేసినారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ గద్దర్ సర్కిల్ మీదుగా ర్యాలీని నిర్వహించడం జరిగింది, గద్దర్ సర్కిల్ వద్ద ప్రజాప్రతినిధులు,అధికారులు, పౌరులు అందరితో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు CP రెడ్డి , కాంగ్రెస్ నాయకులు శ్యాం



రావు గారు,రవీందర్, అరుణ్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు శంషాబాద్ రాజు, PACS అధ్యక్షులు . బుచ్చి రెడ్డి పలు పార్టీల నాయకులు అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి మాట్లాడుతూ:

“తెలంగాణ రాష్ట్రం అనేక అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడింది. ఉద్యమకారుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మాట్లాడటం జరిగింది.

ఈ వేడుకల్లో మున్సిపల్ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో ప్రజలు,,మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, సభ్యులు, డబల్ బెడ్ రూమ్ నివాసితులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు : గజ్వేల్ ఏసిపి నర్సింలు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : నకిలీ విత్తనాలు అమ్మిన వారి పై కఠిన చర్యలు ఉంటాయని గజ్వేల్ ఏసిపి నర్సింలు అన్నారు. కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఫర్టిలైజర్ యజమానులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నర్సింలు మాట్లాడుతూ రాబోయే వర్షాకాల సీజన్ కి రైతులు పత్తి, వివిధ రకాల పంట సాగు కోసం విత్తనాలు కొనుగోలు చేయుటకు రైతులు కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తింపు పొందిన డీలర్ వద్దనే కొనుగోలు చేయాలని, నకిలీ డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేస్తే పంటకు సరైన దిగుబడి రాక తీవ్రంగా నష్టం ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు అన్నారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు జాగ్రత్త తీసుకోవాలని, నకిలీ విత్తనాలను అరికట్టడంలో వ్యవసాయ శాఖ రెవెన్యూ పోలీస్ సమన్వయంతో పని చేస్తుందని అన్నారు. రైతులకు విత్తనాల పై ఏమైనా అనుమానాలు ఉంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు.నకిలీ విత్తనాల ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియపరచాలని ఏసిపి నర్సింలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ ఫర్టిలైజర్ యజమానులు పాల్గొన్నారు.

## అమర వీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ....

### ఆ అమరుల త్యాగాలను స్మరించుకుందాం..

### తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ములుగు మండల అడవి మజీద్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఖాజా నయీముద్దీన్ మాజీ ఉపసర్పంచ్ దండు ఆంజనేయులు : కర్యదర్శి మాధవి

మేజర్ న్యూస్ గజ్వేల్ ములుగు : ఉద్యమకారులను గుర్తిస్తూ సకల జనులకు సమన్యాయం... ఉప సర్పంచ్ దండు ఆంజనేయులు. మాజీ వార్డ్ మెంబర్లు పంజాల నరసింహులు. మహమ్మద్ ఖాజా పాషా. రంగాంజనేయులు. అంగన్వాడి టీచర్ బి. సత్యలక్ష్మి. కార్యక్రమం గ్రామపంచాయతీ సిబ్బంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు , అంబేద్కర్ గ్రామ అధ్యక్షుడు కొమ్ము మల్లేష్ . హాజీ టిఆర్ఎస్ నాయకుడు . న సీ ర్.ఘనంగా రాష్ట్ర ఆవతరణ దినోత్సవం.. జాతీయ జెండా ఆవిష్కరించిన ..



ఎన్నో సంవత్సరాల అలుపెరుగని పోరాటం,ఎందరో అమరవీరుల త్యాగాలకు గుర్తు తెలంగాణ రాష్ట్రమనికాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజల పట్ల వివక్షతను వ్యతిరేకిస్తూ నీళ్లు, నిధులు, నియామకాలు, స్వపరిపాలన నినాదాలతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసి తొలి, మలి దశ ఉద్యమాలలో ఎంతో మంది తమ ప్రాణాలను అర్పించి స్వరాష్ట్ర కలను సాకారం చేశారని కొనియాడారు. తెలంగాణ గడ్డ పోరాటాలకు అడ్డ అని పదేండ్ల బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన తెలంగాణ ప్రజానీకం తెలంగాణ రాష్ట్ర కలని సాకారం చేసి తెలంగాణ ఆకాంక్షలకు విలువిచ్చిన కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారని తెలిపారు.

తెలంగాణ ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తూ అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తుందని వివరించారు. ముఖ్యంగా 10 ఏళ్ల పాలనలో అనగదొక్కబడిన వర్గాలకు పెద్ద



పీట వేస్తూ ఇందిరమ్మ తరహాలో పాలన కొనసాగిస్తున్నాడన్నారు. అన్ని కులాలకు వర్గాలకు సమ న్యాయం లభించాలని దేశానికి ఆదర్శంగా నిలిచేలా బీసీ కులగణనను చేపట్టడంతో పాటు బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి చారిత్రాత్మక ఘట్టాలకు తెరతీసారని ప్రశంసించారు. సకల జనులకు సంక్షేమం లభించినప్పుడే సమాజంలో అభివృద్ధి సాధ్యమని నమ్మిన రేవంత్ రెడ్డి ఆ తరహాలోనే సుపరిపాలన అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాడని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యం చేయబడిన అమరుల కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ అమరు త్యాగాలను గుర్తిస్తున్నారని అదే విధంగా తెలంగాణ కవులకు కోటి రూపాయల నగదు పురస్కారం ఈరోజు అందజేస్తున్నారు అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మట్టిలోంచి మొలిచిన స్వప్నం తెలంగాణ

**- వీరుల ఆశయాల విజయ రూపం తెలంగాణ రాష్ట్రం**

**- జన పోరాటానికి జ్ఞాపకార్థం అవతరణ దినోత్సవం**

**- జెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ శ్రేణులు**



గుమ్మడిదల మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు కన్నుల పండుగ జరిపారు. గుమ్మడిదల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు యాదవ్ జెండాను ఆవిష్కరించారు. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర కల సహకారమైంది. అని –అమరవీరుల త్యాగాలు గుర్తు చేసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు, అనేకమంది పోరాటాల్లో పాల్గొని చేసిన త్యాగాలు ఉద్యమాలు వృధా కాకుండా రాష్ట్రం అభివృద్ధి పథంలో కెసిఆర్ నాయకత్వంలో సాగింది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి వెంకటేష్ గౌడ్ బాలకృష్ణారెడ్డి దేవేందర్ రెడ్డి మల్లేష్ గౌడ్ సదానంద రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఆఫీస్ ఎదుట నిర్వహించిన జెండా కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పలు కాలనీలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధిలోకి దూసుకెళ్తుందని సంతోషం వ్యక్తం చేశారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఏజెండా అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మా రెడ్డి, ఆర్.ఓ నర్సింహులు, మాజీ కౌన్సిలర్లు గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి, గోపాలమ్మ, చంద్రయ్య, నర్సింహా రాజు, మున్సిపల్ నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రమణయ్య, చంద్రారెడ్డి, వెంకటయ్య, రాజ్ గోపాల్, చక్రపాణి, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, శ్రీను, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# రైతు గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలి

**- భూ సమస్యల పరిష్కారంలో ఆదర్శంగా నిలవాలి - భూభారతి పైలట్ ప్రాజెక్టు కు సహకరించిన - అందరికీ ధన్యవాదాలు**

**- జూన్ 3 నుండి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి అమలు : తహసిల్దార్ అశోక్**



కొండాపూర్ మేజర్ న్యూస్:– ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రైతులకు మేలు చేసే విధంగా రూపొందించి ఏప్రిల్ 14 డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అమల్లోకి తీసుకువచ్చింది. పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లాకు ఒక మండలం చొప్పున ఎంపిక చేసి భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయిలో సభలు నిర్వహించి నేరుగా దరఖాస్తులు స్వీకరించి నెల రోజుల లోపల సమస్యను పరిష్కరించే విధంగా కొండాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి మే 5న మండలంలోని తొగర్ పల్లిలో ప్రారంభించారు. మండల రెవెన్యూ పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి భూ సమస్యల దరఖాస్తులను స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉత్తర్వుల పత్రాలు అందజేస్తామని తాసిల్దార్ అశోక్ తెలిపారు. జూన్ 2న పైలెట్ ప్రాజెక్టు కింద భూ సమస్యలన్నీ పరిష్కరించి రైతులకు అందజేయనున్నట్లు తెలిపారు. కొండాపూర్ మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద భూ సమస్యలను పరిష్కరించి రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలవాలని తెలిపారు. భూ సమస్యలు లేని మండలం గా తీర్చిదిద్ది రైతు గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలన్నారు. మొత్తం మండలంలో 1718 దరఖాస్తులు రాగా 800 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని మిగిలిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నెల రోజులపాటు 12 మంది ఉప తాసిల్దారు ఆర్ఐలు సర్వేయర్లు రెవెన్యూ సిబ్బంది పనిచేసే భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. తొగర్ పల్లి. అలియాబాద్. భూములు కోల్పోయిన వారికి 92 ఇలా పట్టాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జూన్ 3 నుండి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టం అమలవుతుందన్నారు. భూ భారత్ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో పనిచేసిన అధికారులకు సహకరించిన ప్రజాప్రతినిలకు ప్రజలకు మీడియా ప్రతినిధులకు రెవెన్యూ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు రాజు. రామ్ చందర్. కార్యాలయ సిబ్బంది రమేష్. ఆంజనేయులు పాల్గొన్నారు

# అక్రమ రోడ్డు నిర్మాణం?

**- నా లా కన్వర్షన్ అయ్యిందా లేదా?**

**- ఖాళీ స్థలాల అక్రమణం**

**- రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోట్లు గడిస్తున్నారు**





కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని మల్కాపూర్ నేషనల్ హైవే పక్కన గల 185/ఇ సర్వే నంబర్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ రోడ్డు నిర్మాణం చేశారు. కోట్ల విలువైన భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నాలా కన్వర్షన్ చేయకుండానే రోడ్లు వేసి అమ్ముకుంటున్నరు. వ్యవసాయ భూములను వ్యవసాయయేతర భూములుగా మార్చకుండా ఇష్టానుసారంగా వెంచర్లు ఏర్పాటు చేస్తూ లేఅవుట్ అనుమతులు తీసుకోకుండానే ప్లాట్లుగా చేసి అమ్ముకొని కోట్ల వ్యాపారం కొనసాగిస్తున్న రు. గ్రామ పంచాయతీకి 10% భూమిని ఇవ్వాల్సి ఉన్న వెంచర్ల యజమాన్యాలు వాటిని కూడా ఆక్రమించుకొని వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్న రు . నేషనల్ హైవే పక్కన ఉన్న 185/ఇ సర్వే నంబర్ లో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి వ్యాపారం కొనసాగిస్తున్న రు. ఎలాంటి అనుమతులు లేకుండానే వ్యాపారం కొనసాగిస్తు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు చెల్లించకుండా రెవెన్యూ. గ్రామపంచాయతీ అనుమతులు తీసుకోకుండానే ఇష్టానుసారంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తూ కోట్లు గడిస్తున్న రియాల్టాలపై ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించడంవే నక అంతర్యం ఏమిటో వారికే తెలియాలి. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తూప్రాన్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**: తూప్రాన్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి**



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా యావపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను మరియు బిఆర్ఎస్ పార్టీ జెండాను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి, తూప్రాన్ టౌన్ అధ్యక్షులు సతీష్ చారి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు,

## తూప్రాన్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**: తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి**

తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో శేషాద్రి, ప్రభుత్వ కార్యాలయ పై జాతీయ జెండాను ఎగురవేశారు,అధికారులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా పురపాలక సంఘ కార్యాలయం లో జాతీయ జెండాను ఎగరవేశారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మున్సిపల్ ప్రాంతాలను నివాసయోగ్యమైన, స్థిరమైన, మరియు పర్యావరణ, అనుకూలత నగరాలుగా అభివృద్ధి చేయడం కొరకు పట్టణంలో నివసించే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి ప్రజలకు మెరూగైన సౌకర్యాలను కల్పించే మంచి ఉద్దేశంతో, ఒక్క అడుగు మార్పు కొరకు అనే నినాదంతో, జూన్ 2వ తేదీ నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య మరియు వివిధ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, సోమవారం తెలంగాణ రాష్ట్ర



ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయం యందు జెండా ఆవిష్కరణ తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ శ్రీ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, అనంతరం తూప్రాన్ పట్టణంలో 100 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చెయ్యదలచిన పనులను ప్రజలకు వివరించారు , కార్యక్రమంలో , మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి మామిళ్ళ కృష్ణ, మాజీ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్తా ,మాజీ కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్ ,జిన్నా భగవాన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బాణాపురం రాజు, మామిడి వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ పార్టీ సీనియర్ నాయకులు నేతా మహేందర్ రెడ్డి, కొక్కొండ నరసింహ రెడ్డి, నాగరాజుగౌడ్ , కార్యాలయ సిబ్బంది , మెప్మా ఆర్పిలు ,మహిళలు ప్రజలు పాల్గొన్నారు,



# వారంలో వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తాం

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం మేజర్ న్యూస్ : కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆదివారం పరిశీలించారు.
ధాన్యం కొనుగోలు సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... యాసంగి 2024-25 సీజన్లో జిల్లాలోని రైతులందరికీ నిర్దేశించిన మద్దతు కల్పించుటకై, వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2 లక్షల 95 వేల 703 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 70 వేల 815 మంది రైతుల నుండి





కొనుగోలు చేసి ఇప్పటివరకు 573 కోట్ల 60 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. వానాకాలం 2024 వరి ధాన్యం కొనుగోల్లలో సుమారుగా 12872 మంది రైతుల నుండి 53659 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం కొనుగోలు చేసి క్వింటాలుకు 500 బోనస్ చొప్పున మొత్తం 26.83 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని వివరించారు.
ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తికావస్తుందని రైతులు ఎవరు ఆధర్య పడవద్దు హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ మండల మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ పరిధిలోని నర్సింగ్ తాండ తుఖ్యాతాండ జాగ్య తాండ టావుర్య తాండ లోనే శ్రీ సేవాలాల్ మహారాజ్ సహిత జగదాంబ ఆలయ ప్రాంగణంలో సోమవారం నూతనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని తాండావాసులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితులు గౌడ్ చర్ల హరి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అలాహిత దేవత ఆరాధన పూర్ణాహుతి ధ్వజస్తంభ ప్రతిష్ట ను మంత్రార్చనల మధ్య అంగరంగ వైభవంగా యంత్ర ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆలయములో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లూన్సావత్ నాగేందర్ నాయక్ ప్రధాన కార్యదర్శి మూడ్ శంకర్ నాయక్ చిప్పల్తుర్తి మాజీ ఎంపీటీసీ సంధ్యారాణి చత్రు నాయక్ మోత్యా నాయక్ చందర్ నాయక్ ధనరాజ్ దన్ సింగ్ ప్రసాద్ సర్వన్ డాక్టర్ చందర్ నాయక్ గోరాం నాయక్ రాము నాయక్ భాస్కర్ నాయక్ రమేష్ నాయక్ బిక్షపతి నాయక్ సురేష్ నాయక్ విఠల్ నాయక్ రాజు నాయక్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట వీరుల పయనం తెలంగాణ గమ్యం

### - ఒక సంకల్పం తెలంగాణ రూపం

### - దశాబ్దాల పోరాటానికి ఫలితం ప్రత్యేక తెలంగాణ : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు మేజర్ న్యూస్: దశాబ్దాల కాలపు ప్రజల పోరాట ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటని ,అమరుల త్యాగాలను స్మరించుకుంటూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఒక్కరి భాగస్వామ్యం.. అవతరణ దినోత్సవం పురస్కరించుకొని పటాన్ చేరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం, మార్కెట్ కమిటీ కార్యాలయం, ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణలొ ఉన్నారు. అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తొలి దశ పోరాటం బీజం వేగా మలిదశ పోరాటంలో వర్గాలు ఒక తాటిపై నిలిచి సుదీర్ఘ స్వప్నానికి సహకారం చేసుకున్న మరుపురాని రోజు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎమ్మార్వో రంగారావు, ఎంపీడీవో యాదగిరి ,గూడెం మధుసూదన్ రెడ్డి , సప్పన్న దేవ్, పృధ్వీరాజ్,విజయ్ కుమార్ వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.



# పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం

మేజర్ న్యూస్, నంగునూరు: పాఠశాలలు ప్రారంభమైన రోజున ఈ నెల 12 వ తేదీన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, దుస్తులను అందివ్వాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశిరెడ్డి సూచించారు. నంగునూరులోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఇప్పటికే విద్యార్థుల దుస్తులకు సంబంధించిన బట్టను ఆయా పాఠశాలలకు 45 రోజుల కిందట అందించామన్నారు. వెంటనే ఆయా గ్రామాల వీవోలు, ఆయా పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమన్వయం చేసుకుని దుస్తులను ఈ నెల 12వ తేదీ నాటికి సిద్ధం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థికి అవసరమైన నోటు పుస్తకాలను



కూడా ఆయా పాఠశాలలకు నెల కిందట సరఫరా చేశామని తెలిపారు. విద్యార్థులందరికీ సరిపడా మొదటి టర్మ్ పాఠ్య పుస్తకాలు వచ్చినట్లు చెప్పారు. ఈ నెల 12వ తేదీన పండుగ వాతావరణంలో పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు దుస్తులను విద్యార్థులకు అందివ్వాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, భైరు సత్తయ్య, దుద్దెడ పరశురాములు, ధీకొండ గోవర్ధన్, శ్రీనివాసరెడ్డి, గఫూర్, పర్వేజ్, సీఆర్పీలు దాసరి పెంటయ్య, రేణుక, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రజిత, సీసీవో మధు, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పంటకే కాదు రైతుకు భరోసా హరీష్ రావు

### : రైతు కన్నీటి వెనుక ఉన్న ఆశ హరీష్ రావు



గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల కేంద్రంలోని సర్వే నంబర్ 109 లోని 157 ఎకరాల భూమిలో ఐటీ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. కాబట్టి గుమ్మడిదల మండల కేంద్రంలోని రైతులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో హరీష్ రావు ను కలిసి తమ సమస్యలను హరీష్ రావు చెప్పుకున్నారు..
వెంటనే భూ బాధితులకు న్యాయం జరిగే వరకూ వెన్నంటు ఉంటా అని హరీష్ రావు రైతులకు భరోసా ఇచ్చారు. రైతులకు సరైన న్యాయం ఇంటికొక ఉద్యోగం తగిన పరిహారం ఇచ్చేవరకు రైతుల పక్షాన పోరాటం చేస్తానని హరీష్ రావు స్పష్టం చేశారు,అని రైతులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆదర్శ్ రెడ్డి ,బాల్రెడ్డి, వెంకటేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, రాజేష్ ,సుధాకర్ రెడ్డి ,మోహన్ ,జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శాస్త్రవేత్తల చే అవగాహనకార్యక్రమం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం మెదక్ వారి అద్వర్యంలో వీక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ శాస్త్రవేత్త డాక్టర్ జేసుదాస్ ఖరీఫ్ పంటల నిర్వహణ పద్ధతుల గురించి,నీటి నిర్వహణ పద్ధతులు మరియు తెగులు నిర్వహణ గురించి వివరించారు. కెవికె తునికి శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకాంత్ రైతుల ప్రయోజనం కోసం వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించి వ్యవసాయం గురించి సకాలంలో సమాచారం కోసం కిసాన్ సారథి పోర్టల్ గురించి ఖరీఫ్ సీజన్ కోసం పత్తి,వరి నిర్వహణ పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,ఏఈఓ శ్రీలత,పంచాయతీ కార్యదర్శి చంద్రహాస్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంటలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామఅధ్యక్షుడిగా రంగా రమేష్, ఉపాధ్యక్షుడిగా బొజ్జ భాస్కర్ గౌడ్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి గ్రామ అధ్యక్షులు ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కు మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,కు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసూద్ అలీ,మోహన్ రెడ్డి,కొండల్ రెడ్డి,శ్రావణ్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## ✦ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

-సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా విశదపరిచారు.ఈ వేడుకల్లో కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరితోష్ పంకజ్ , నారాయణఖేడ్ శాసన సభ్యులు సంజీవ్ రెడ్డి, ఎమ్ ఎల్ సి అంజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్ , వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పుర ప్రజలు పాల్గొన్నారుఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు., ఇతర విద్యార్థుల ప్రదర్శించిన





సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు.వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు.

అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్ర అవతరణ కోసం అమరుల త్యాగాలు మరువలేనివి

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్ ప్రాంగణం లో అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి, కలెక్టరేట్లో నూ, జిల్లా పరిషత్ కార్యాలయం లో నూ, జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రాష్ట్రం కోసం అమరుల త్యాగాలు మరువలేనివి అని అన్నారు.తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించు కుంటున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు.తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ 11 వసంతాలు పూర్తి చేసుకొని 12వ వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. మన సంగారెడ్డి జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుతూ, నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో



తమవంతు సహకారం ప్రింట్& ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్య, వైద్యం తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుంది భూభారతి, రైతు రుణమాఫీ, ప్రజా ప్రభుత్వ ఆరు గ్యారెంటీ ల పథకాలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలవుతున్నాయన్నారు.ప్రజలు కోరుకునే సంక్షేమం ప్రజాపాలన ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యపడుతుంది అన్నారు.వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్, (రెవెన్యూ) మాధురి జిల్లా అధికారులు, సిబ్బంది.

### రోడ్డును పరిశీలించిన సూపర్డెంట్ ఇంజనీర్ జగదీశ్వర్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రం నుండి చిన్న నిజాంపేట గ్రామం వరకు 2.2 కిలోమీటర్ల మేర 2 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంజూరు కాగా సోమవారం సూపరిండెంట్ ఇంజనీర్ జగదీశ్వర్,రోడ్డును పరిశీలించి కొలతలు చేపట్టారు.త్వరలోనే బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తామని రోడ్డుకు ఇరువైపులు ఉన్నటువంటి రైతులు రోడ్డుకు సహకరించాలని కోరారు. బీటీ రోడ్ నిర్మాణ పనులను దీపావళి వరకు పూర్తి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ పాండురంగారెడ్డి,పంచాయతీరాజ్ ఏఈ శరత్,కాంట్రాక్టర్ అనంతరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కోమ్మట బాబు,జిట్టి మారుతి,గరుగుల శ్రీనివాస్, సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట

: మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్. రెడ్డి మాజీ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : శ్రీశ్రీశ్రీ దుర్గా భవాని,సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

హవెలిఘనపూర్ మండల పరిధిలోని గాజిరెడ్డిపల్లి తండాలో శ్రీ దుర్గా భవాని, సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తండాలో సేవాలాల్ మహారాజు గుడి కట్టడం అభినందనీయమని అన్నారు.గిరిజన ఆరాధ్యదైవం శ్రీ సేవాలాల్ మహరాజ్ అని సమాజ శ్రేయస్సు కోరుకునే గురువులను స్మరించుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఆహ్వానించినదుకు తండా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ గారిని ఘనంగా సన్మానించారు.గాజిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్, లంబాడి. రవి, నాయకులు రంజా, సాప. సాయిలు, శ్రీనివాస్, దాస్, సత్తయ్య, లక్ష్మినారాగౌడ్, సురేందర్, ధన్ సింగ్, సురేందర్, మహిపాల్, చరణ్ సింగ్, మోహన్, భాస్కర్, రవిలాల్,బద్రు, తదితరులు పాల్గొన్నారు.

### క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో సోమవారం గ్రామం మాజీ ఎంపిటిసి గుగులోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేయగా నిజాంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ మండల కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామ యువకులు క్రీడా పోటీల్లో రాణించి మండల స్థాయి నుండి జిల్లా స్థాయిలో పాల్గొనిమంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధిరాములు, చప్పేట ముత్యం రెడ్డి,కొమ్మాట బాబు, దేవేందర్ నాయక్,వై వెంకటేశం,గురుగుల శ్రీనివాస్, గుమ్ముల అజయ్,మెట్టు వెంకట్, లక్ష్మా గౌడ్,వై వెంకటేశం,సుధాకర్,దేశెట్టి లింగం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన

**- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**
**- తెలంగాణ రాష్ట్రమిచ్చిన సోనియా గాంధీ కి ప్రత్యేక ధన్యవాదాలు**
**- తెలంగాణ తల్లి తెలంగాణ జాతీయ గీతాన్ని అధికారికంగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**
**- ప్రజా సంక్షేమాన్ని చూసి ఓర్వలేకపోతున్న మాజీ మంత్రివర్యులు హరీష్ రావు**
**: దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్**



అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 11వ తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ జెండాను ఆవిష్కరించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీకి ఆనాటి కాంగ్రెస్ పార్టీ యూపీఏ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహానికి తెలంగాణ జాతీయ గీతానికి జీవోలు ఇచ్చినటువంటి ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ జాతీయ గీతాన్ని అధికారికంగా ప్రకటించకపోగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కు గ్యాస్ సబ్సిడీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సన్న బియ్యం, రైతు రుణమాఫీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉంటే నేడు ప్రజా ప్రభుత్వం మూడు లక్షల రేషన్ కార్డులు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగులకు 59,000 ఉద్యోగాలతో పాటు రాజీవ్ యువ వికాస్ ద్వారా ఐదు లక్షల మంది కి 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు రుణాలను ప్రజా ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇంతటి మంచి కార్యక్రమాలు చేస్తుంటే ఓర్వలేక హరీష్ రావు విమర్శలు చేస్తున్నారని, అధికారం కోల్పోయి పిచ్చిగా మాట్లాడుతున్నారని అన్నారు. ఇకనైనా ఆరోపణలు చేయడం మానుకోవాలని హరీష్ రావు కు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత యూత్ మండల అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్ కూడా వెల్లి దేవస్థానం కమిటీ డైరెక్టర్లు పుద్దోజి ప్రభాకర్ చారి కడవెరుగు నాగరాజు మాజీ సర్పంచ్ కాకి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం బొమ్మెర శ్రీధర్ ఎల్లనగారి సురేందర్ రెడ్డి కూతురి చందు ఉత్తమ్ నరేష్, షేర్ పల్లి స్వామి పల్లె సుధాకర్ జీడిపల్లి రమేష్, పర్స నర్సింలు కటికే రాజు దుబ్బరాజు బోయిని పరుశరాములు శంకర్ తుడుం స్వామి తుడుం కాంతారావు ఎల్లయ్య బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా

**: దుబ్బాక బస్టాండ్ అవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన.. దుబ్బాక పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్మెట్ ఎసురెడ్డి**



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక దుబ్బాక బస్టాండ్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన దుబ్బాక పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్మెట ఎసురెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిస సంకెళ్లను నుంచి విముక్తి ప్రసాదించి 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను సహకారం చేసిన మన తెలంగాణ తల్లి సోనియామ్మకు ధన్యవాదాలు తెలిపారు. పదేళ్లు కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందిగా వున్న మన తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి కలిగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న కు కృతజ్ఞతలు తెలుపుతూ దుబ్బాక పట్టణ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు మహిళ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# పురపాలికలో 100 రోజుల్లో 50 కార్యక్రమాల బృహత్ ప్రణాళికకు శ్రీకారం

## : దుబ్బాక కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి




దుబ్బాక మేజర్ న్యూస్: వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను దృష్టిలో పెట్టుకుని పురపాలికలో 100 రోజుల్లో 50 కార్యక్రమాల నిర్వహణ అనే బృహత్ ప్రణాళికకు శ్రీకారం చుట్టామని 2 నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పుర కమిషనర్ మట్ట శ్రీనివాసరెడ్డి తెలిపారు. బృహత్ ప్రణాళికలో భాగంగా సోమవారం తొలి రోజు దుబ్బాక పట్టణంలోని పురపాలిక కార్యాలయం నుంచి పురవీధుల గుండా స్వచ్ఛత పారిశుద్ధ్యం ప్రజారోగ్యం వంటి అంశాలపై పురపాలిక సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టి గాంధీ సర్కిల్ వద్ద ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు ఒక చర్య- ఒక మార్పు అనే నినాదంతో ప్రతి వార్డులోని కాలనీలో ఇళ్ల మధ్య ఖాళీ ప్రదేశాల్లో రహదారుల్లో మురుగు కాల్వల వద్ద బ్లీచింగ్ ఫాగింగ్ చేయడం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. దానితోపాటు మురుగు కాలువల్లో మురుగును తొలగించడం కూడళ్ల సుందరీకరణ అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. అమృత మిత్ర 2.0 ద్వారా ఇంటింటికీ తాగునీరు వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో వన మహోత్సవం ద్వారా ఇల్లు పార్కులు చెరువు కట్టలు స్మశాన వాటికలు క్రీడా ప్రాంగణాలు ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలిక మేనేజర్ శ్రీనివాస్ సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి వర్క్ ఇన్స్పెక్టర్ బుస్స ప్రవీణ్ ఇన్చార్జి పారిశుద్ధ్య అధికారి దిలీప్ మెప్మా సీవో సరిత వార్డు అధికారులు మెప్మా ఆర్పీలు పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దేశ సరిహద్దులో విధులు నిర్వహిస్తున్న జవాన్ రామస్వామిని వారి స్వగృహంలో కలిసిన


**: దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



అక్బర్ పేట భుంపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని చౌదర పల్లి గ్రామనికి చెందిన జవాన్ రామస్వామి యొక్క భూమిని అక్రమంగా కబ్జా చేసిన విషయం తెలుసుకొని ఇదివరకే వారి కుటుంబాన్ని పరామర్శించి జిల్లా కలెక్టర్ రెవిన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళి వారి సమస్యను పరిష్కారానికి కృషిచేసి జవాన్ కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సోమవారం రోజున జవాన్ రామస్వామి సెలవు పై వచ్చిన విషయం తెలుసుకొని ఆయనను కలిసి వారి కబ్జా అయినటువంటి భూమిని కచ్చితంగా ఇప్పిస్తానని జవాన్ రామస్వామికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# భూభారతి ని సద్వినియోగం చేసుకోండి

**: దుబ్బాక తహసిల్దార్ సంజీవ్ కుమార్**



దుబ్బాక మేజర్ న్యూస్: రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా ఈ నెల 3 నుంచి 20 వరకు దుబ్బాక మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ సంజీవ్ కుమార్ అన్నారు. గ్రామాలలో రెవెన్యూ సదస్సులలో భూభారతి దరఖాస్తు ఫారాలను గ్రామ సభలో అందుబాటులో ఉంటాయని రైతులు తమ యొక్క భూ సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రాలను తీసుకొని గ్రామ సభకు హాజరై అందుబాటులో ఉన్న భూభారతి దరఖాస్తులో పూర్తి వివరాలు నింపి సంతకం చేసి ఇవ్వగలరన్నారు. భూభారతి చట్టం ద్వారా పాస్ పుస్తకంలో పేరు ఇంటి పేరు సర్వే నెంబరు విస్తీర్ణం తప్పుగా నమోదు అయినట్లయితే వాటిని సవరణ చేసుకోవచ్చున్నారు. పెండింగ్ విరాసత్తులు పెండింగ్ మ్యూటేషన్స్ ఏమైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే వాటిని విచారణ చేసి అర్హులా? కాదా? అని పరిశీలించి సమస్యకు పరిష్కారం చేయబడతాయన్నారు. రెవెన్యూ సదస్సు జరిగే గ్రామాలలో ముందు రోజు సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్జిదారు దరఖాస్తుతో పాటు మీ భూ సమస్యకు సంబంధించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా జత చేయాలన్నారు. రైతుల యొక్క సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా విచారణ చేసి ధ్రువ పత్రాలను రికార్డులను పరిశీలించి సమస్య పరిష్కరిస్తామ్మనారు.

# నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

**: జూన్ 20 వరకు, రోజుకు గ్రామం**
**: ఉదయం 9 నుంచి 4 గంటల వరకు**
**రెవెన్యూ సిబ్బంది గ్రామంలోనే తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి**




తూప్రాన్ మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా నేటినుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభం కానున్నాయని తూప్రాన్ ఆర్. డి. ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం లో భాగంగా ఆయన మాట్లాడుతూ జూన్ 3, 2025 మంగళవారం తూప్రాన్ డివిజన్ పరిధి లోని, తూప్రాన్ మండలం లో మల్కాపూర్ మరియు కోనయపల్లి పి. బి గ్రాములు, మనోహరాబాద్ మండలం లో పోతారం గ్రామంలో, మాసాయిపేట మండలం లో పోతంషెట్టిపల్లి , నార్సింగి మండలం లో భీంరావుపల్లి , వెల్దుర్తి మండల లో ధర్మారం మరియు పెద్దాపూర్ గ్రామాలలో, చెగుంట మండలంలో చందాయిపేట్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరగనున్నాయని, గ్రామం లో భూ సమస్యల పరిష్కారానికి ఇదొక సువర్ణ అవకాశమని, దీనిని ప్రజలు , రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్.డి. ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా సోమవారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం లో డివిజన్ రెవెన్యూ సిబ్బందులందరికి రెవెన్యూ సదస్సులు మరియు భూ భారతి చట్టం పైన అవగాహాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అందరూ రెవెన్యూ సదస్సుల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని, వచ్చే దరఖాస్తు దారులకు వారి భూ సమస్య తెలుసుకొని పరిష్కారం చేయాలని, ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, తాగు నీరు, తగినన్ని కుర్చీలు, టోకెన్ లు పద్ధతి లో వారికి ఇబ్బంది కలగకుండా చూడాలని డివిజన్ రెవెన్యూ సిబ్బంది ఆదేశించారు. అలాగే భూ భారతి చట్టం యొక్క సేక్షన్లను వాటి యొక్క రూల్స్ పైన మరొక సారి డివిజన్ పరిధిలోని అన్ని స్థాయిల రెవెన్యూ సిబ్బంది కి ఆయన విస్తృత అవగాహన కల్పించారు. ఇందులో తూప్రాన్ డివిజన్ లోని తహసీల్దార్లు, జ్ఞాన జ్యోతి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ , శ్రీకాంత్ ,డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మరియు రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు.

# కౌడిపల్లి మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామాలల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ మరియు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపిడిఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రఘు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రంజిత్ రెడ్డి, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ఆంజనేయులు, అగ్రికల్చర్ కార్యాలయం వద్ద ఏడిఏ పుణ్యవతి, పంచాయతీ రాజ్ కార్యాలయం వద్ద పీఆర్డి ఈ ఈ అమరేశ్వర్, ఐకెపి కార్యాలయం వద్ద సమైక్య అధ్యక్షురాలు పుణ్యమ్మ ,పశు వైద్య కార్యాలయం వద్ద డాక్టర్ ఫర్వీన్ పాతిమ, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ శ్రీకాంత్, ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ బాలరాజ్ , మండల పరిధి అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యాలయ వద్ద పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు కార్యదర్శులు , పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాలవద్ద అంగన్వాడీ టీచర్లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ జహీర్, ఆర్ ఐ శ్రీహరి, వెటర్నరీ జూనియర్ అసిస్టెంట్ చెన్నయ్య, మాజీ ఎంపీపీ రాజు నాయక్ , బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్, కౌడిపల్లి హై స్కూల్ మాజీ ఎస్ ఎం సి చైర్మన్ జగన్, వివిధ శాఖల అధికారులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు



కౌడిపల్లి మేజర్ న్యూస్: వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామంలో ఐసిఏఆర్ శాస్త్రవేత్తలు పర్యటించి రైతులకు ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మట్టి నమూనా సేకరణ మరియు మట్టి పరీక్షల వలన కలిగేలాభాలు వివరించడం జరిగింది. అలాగే వరి పంటలలోఅధిక దిగుబడినిచ్చే రకాలను సూచించడం జరిగింది. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా రైతులకు కలిగే లాభాల గురించి చెప్పడం జరిగింది. మరియు రైతులకు ఎఫ్పీఓ స్థాపన వల్ల కలిగే లాభాల గురించి వివరించడం జరిగింది. వరిలోవాడే వివిధ యంత్రాలను అలాగే డ్రోన్ల ఉపయోగాల వలన కలిగే లాభాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులు విత్తనాలు కొనే సమయంలో తీసుకోవలసిన తగు జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో డా. ప్రసన్న, శాస్త్రవేత్త డా. పాపారావు, కృషి విజ్ఞాన కేంద్రం డా.శ్రీనివాస్, కౌడిపల్లి మండల ఏఓ స్వప్న, ఏఈఓ సాహితి, నరేందర్, మాజీ సర్పంచ్ రాజేందర్, రాకేష్, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# డాక్టర్ సాదత్ అలీ ని ఘనంగా సన్మానించిన

## - ధర్మాజీపేట పాఠశాల ఉపాధ్యాయులు




దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మునిసిపాలిటీ ధర్మాజీపేట వార్డు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మాజీపేట ప్రధానోపాధ్యాయులు సోమవారం రోజున డాక్టర్ సాదత్ అలీ ని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. దుబ్బాక మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ మాట్లాడుతూ ఎమర్జింగ్ అవార్డు కౌన్సిల్ న్యూఢిల్లీ వారు మహమ్మద్ సాదత్ అలీ ని విద్య - సామాజిక సేవ లో విశేష కృషి చేసినందుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మండల వనరుల కేంద్రం వారు సోమవారం రోజున సాదత్ అలీ ని ఘనంగా సన్మానించి అభినందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివిధ వేదికల ద్వారా సింపుల్ టాస్క్ గ్రేట్ కాన్సెప్ట్ అంశ%శీ% ద్వారా లో కాస్ట్ నో కాస్ట్ వస్తువుల ద్వారా భౌతిక రసాయన శాస్త్ర సంక్లిష్టమైన అంశాలను సులభతరంగా బోధించవచ్చని నిరూపించారు. గత ఇరవై సంవత్సరాలు నుండి సాదత్ అలీ కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్లె శ్రీనివాస్ గౌడ్ కె వెంకట కృష్ణమాచారి డి కృష్ణమూర్తి, ఆర్ శ్రీనివాస్ రెడ్డి కే శ్రీకాంత్ బి నరేష్, పి బాలకృష్ణ, ఎం అశోక్, వి శైలజ ఎస్ దినేష్, సిహెచ్ చంద్రశేఖర్ ,బి రాజేందర్ సిఆర్పి టి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# అధార్ కార్డులు లేవనే సాకుతో సంచారజాతుల పిల్లలకుచదువునిరాకరించవద్దు

## : డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



రామాయంపేట మేజర్ న్యూస్ : సంచార జాతుల పిల్లలకు అధార్ కార్డులు లేవనే సాకుతో చదువు నిరాకరించడం రాజ్యాంగ హక్కును ఉల్లంఘించడమేనని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నిజాంపేట్, బచ్చురాజ్పల్లి,నందిగామ గ్రామాలలో డిబిఎఫ్ బృందం పర్యటించి ప్రజల స్థితిగతుల పై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మండల కేంద్రం లోని పొచమ్మలా సంచారజాతుల గుడిసెలను సందర్శింగా ఏడు కుటుంబాలు గుడిసెలలో దుర్భర జీవితం గడుపుతున్నారన్నారని డిబిఎఫ్ నేత శంకర్ అన్నారు. దాదాపు పది మంది బాలబాలికలకు అధార్ కార్డులు లేవని బడిలో చెర్చుకొమని గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వం, ఉపాధ్యాయులు పిల్లలకు రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కును కాలరాయడం తగదన్నారు.బడి బాట చెస్తున్న విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు మం,గ్రామ పంచాయతి భవనాల వెనుక చింత చెట్ల కింద నివాసం వుంటున్న సంచార జాతుల వారిని కలిసి వారి పిల్లలను బడిలో చెర్పించి వారి విద్యా హక్కు ను కాపాడాలని శంకర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర అవిర్భావ వేడుకలలో ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని ప్రకటిస్తున్న ప్రభుత్వ అధికారులు సంచార జాతుల వారికి ఇండ్లు నిర్మించి వారి నివాస హక్కును అమలు చెయాలన్నారు. రెషన్ కార్డులలో కూడ కొంత మంది పేర్లు లేవని వారి పేర్లను చేర్చాలని డిమాండ్ చేశారు.వికలాంగుల కు అసరా పెన్షన్ లను మంజూరు చేయాలన్నారు. ప్రత్యేక అధార్ కేంద్రాన్ని ఏర్పాటు చెసి అధార్ కార్డులను ఇవ్వాలని కోరారు. సంచార జాతుల వారికి చెందిన భూమి నస్కల్ గ్రామం లో కబ్జాకు గురైన దని సంచారజాతుల వారు వివరించారు. యంపిడిఒ,ఎపిఒ లను కలిసి నిజాంపేట్ కు చెందిన వికలాంగుడు కొమ్మాట రామస్వామికి ఐఐహెచ్ లను మంజూరు చేయాలని కొరగా అధికారులు సానుకూలంగా స్పందించారన్నారు.

రాష్ట్ర అభివృద్ధి పేరుతో ఊకదంపుడు ఉపన్యాసాలు మాని నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలను అమలు చెసి నిజమైన ప్రజా పాలనకు అద్దం పట్టాలన్నారు. బచ్చురాజ్ పల్లి ,నందిగామలలో జరుగుతున్న ఉపాధి హమి సామాజిక తనీఖి ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : నేటి నుంచి 17 వ తేదీ వరకు మండలంలోని గ్రామాలలో భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని కుకునూరుపల్లి ఎమ్మార్వో సుజాత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నేడు రాయవరం గ్రామంలో మొదటి రెవెన్యూ సదస్సును ప్రారంభించి 17వ తేదీన లకుడారంలో ముగుస్తాయని తెలిపారు. భూసమస్యలు ఉన్నవారు, ప్రజలు అధిక సంఖ్యలో ఈసదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# భూమి మాతకు వందనం

**- భూ భారతి రెవెన్యూ సదస్సులు**

**- వడక్ పల్లి గ్రామంలో భూ భారతి కార్యక్రమం**

**- భూ సమస్యలు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**: అమీన్ పూర్ తాసిల్దార్ వై.వెంకటేష్**



అమీన్ పూర్ మేజర్ న్యూస్: అమీన్ పూర్ మండల పరిధిలోని వడక్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేస్తున్న భూ భారతి చట్టం 2025 పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన,భూ భారతి రెవెన్యూ సదస్సులను 3 వ తారీకు-న వడక్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయడం జరిగింది. కావున భూ సమస్యలు ఉన్న రైతులు వెంటనే ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్, భూ సంబంధిత పత్రములు, కోర్టు కేసులు - ఉన్న కోర్టుకు సంబంధించిన పత్రాలు, ఇట్టి సదస్సులకు తీసుకు రాగలరని అమీన్ పూర్ తాసిల్దార్ తెలియజేశారు.. తహసిల్దార్ వై.వెంకటేష్ మాట్లాడుతూ... భూమికి సంబంధిత లావాదేవీల్లో అక్రమాలు తగ్గించేందుకు భూ భారతి సహాయపడుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భూములకు సంబంధించిన పూర్తి పత్రాలతో భూ భారతి సదస్సుకు రైతులు వస్తే పూర్తి సమాచారంతో డాటాను తెలియజేస్తామని ఆయన తెలిపారు.

# నాగుసాని పల్లి ఉన్నత పాఠశాల లో వేసవి శిబిరం




పాపన్నపేట మేజర్ న్యూస్: అగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్ ఆద్వర్యం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగసన్ పల్లి లో నేడు వేసవి శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాంకిషన్ , పాఠశాల AAPC చైర్మన్ శ్రీమతి జ్యోతి గారు ప్రారంభించడం జరిగింది. ఈ వేసవి శిభిరం ఈ నెల 10వ తేది వరకు ఉదయం 8గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని రాంకిషన్ తెలిపారు. ఈ వేసవి శిబిరంలో ఇంజనీరింగ్ ఆధారిత అభ్యాసం కృత్యాలు(EBL కృత్యాలు), ఆర్ట్, క్రాఫ్ట్, ఒరిగామి, సైన్స్ కృత్యాలు మరియు సరదా ఆటలను నిర్వహించడం జరుగుతుందని ఆగస్త్యా వాలంటీర్లు శ్రీకాంత్, వెంకటేశం, దిగంబర్ లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీనివాస్,అశోక్ కుమార్,సిద్దేశ్వర్ రేఖ,ముజీబ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరదరాజస్వామి ఆలయానికి సౌండ్ సిస్టం అందజేసిన రమణారెడ్డి

మర్కుక్ మేజర్ న్యూస్ :మండలం లోని వరదరాజపురం లో వెలసిన పురాతన ఆలయం శ్రీ వరదరాజస్వామి ఆలయానికి సోమవారం సౌండ్ సిస్టం విరాళంగా అందజేసిన రమణారెడ్డి ఈ సందర్భంగా వరదరాజపురం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు లక్కాకుల నరేష్ మాట్లాడుతూ వరదరాజస్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, వరదరాజస్వామి ఆలయానికి దాదాపు 60 వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టం అందజేసిన రమణారెడ్డి కుటుంబ సభ్యులకు ఆ స్వామివారి ఆశీర్వాదం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు పురుషోత్తమ చార్యులు,నర్సింలు, శ్రీపతి ప్రభాకర్,రమణ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్రంలో పతాకావిష్కరణ

## : రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్

◆ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలను ఉద్దేశించిన మంత్రి

◆ అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మానం ◆ అమరవీరుల స్థూపానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మంత్రి





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , జిల్లా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధ కలసి రంగదాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి



నివాళులర్పించి క్రికెట్ గ్రౌండ్లో మంత్రి పతాకావిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర 12 వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం రాష్ట్రానికే గర్వ కారణమని అన్నారు. సాధించుకున్న రాష్ట్రాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో అమర





వీరుల త్యాగధనుల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. అమరవీరుల త్యాగ ఫలమే స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. అనంతరం అమర వీరుల కుటుంబ సభ్యులను సన్మానించి ,విత్తనోత్పతిని ప్రోత్సహించే పిజెటిఏయు క్వాలిటీ సీడ్ ఎట్ ఎవ్రీ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 12 మంది రైతులకు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్,అబ్దుల్ హమీద్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,ఆర్డీవోలు,జిల్లా అధికారులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట,మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రాజేష్, జాతీయ జెండా ఆవిష్కరించారు. రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్,గ్రామపంచాయతీ వద్ద డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రాజిరెడ్డి,సొసైటీ కార్యాలయం వద్ద సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద విద్యుత్ ఏఈ గణేష్,కాంగ్రెస్ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట మండల గ్రామ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో త్యాగమూర్తుల ఫలితం వల్లే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,ఆర్ఐలు ప్రీతి,ఇమాద్, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు,లక్ష్మా గౌడ్,మసూద్ అలీ,మోహన్ రెడ్డి,గుమ్ముల అజయ్,వై వెంకటేశం,గరుగుల శ్రీనివాస్, మెట్టు వెంకట్,కాశ రాజేశం,మహేందర్,వినోద్, స్వామి,రిషికేష్,బాజా రమేష్, రాజగోపాల్,అంజిరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు మావురం రాజు, అబ్దుల్



అజీజ్,ఫాజిల్,సంపత్, వెంకటస్వామి,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యం కావాలి

### : జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులద్దేశించి మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా నిలిచేలా సిద్దిపేట జిల్లాలో అభివృద్ధి జరుగుతుందన్నారు. అలాగే గ్రామీణ, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలలో దేశ స్థాయిలో ఏ అవార్డు ప్రకటించిన సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలుస్తుందని ముందు కూడా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గరిష్ట స్థాయిలో విజయవంతం అయ్యేలా అధికారులు అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, కలెక్టరేట్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధిపేట టూ టౌన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్ధిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాజిత్ పుర, కరీంనగర్ రోడ్, అంబేద్కర్ నగర్, సంజీవయ్య నగర్, ప్రదేశాలలో శాంతి భద్రతల పరిరక్షణ గురించి సిపి అనురాధ ఆదేశానుసారం ఏసిపి రవీందర్ రెడ్డి ,వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, రెండవ పోలీస్ స్టేషన్ ఉపేందర్ పోలీస్ సిబ్బంది,స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి సోమవారం రోజున ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ గురించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని ఏదైనా సంఘటన జరిగే అవకాశం ఉన్న లేదా జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లేదంటే డయల్ 100 సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని ఏది నిజం, ఏది అబద్ధం తెలుసుకున్న తర్వాతనే సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించడం జరుగుతుందన్నారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి శాంతి భద్రతలో ప్రజలు యువకులు, భాగస్వామ్యం కావాలని తెలిపారు.

## హత్య చేసి పరారైన వ్యక్తి అరెస్ట్



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : సొంత భార్యను హత్య చేసి పరారైన భర్తను అరెస్ట్ చేసిన పోలీసులు,సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి నిందితున్ని వివరాలు తెలిపిన సిఐ లతీఫ్,ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం,కొండపాక గ్రామానికి చెందిన పొన్నాల యశోదను ఆదివారం పారాతో కొట్టి చంపిన భర్త పొన్నాల మల్లేశంను ఆదివారం సాయంత్రం కుకునూరుపల్లి బస్టాండ్ వద్ద పోలీసులు పట్టుకొని విచారించగా భార్యను తానే చంపినట్లు ఒప్పుకున్నాడు. అనంతరం పంచదామ నిర్వహించి నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్ ఎస్సై శ్రీనివాస్ పలువురు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

